
# పిడుగు పాటుకు 19 మేకలు మృతి

కొడంగల్‌రూరల్,ఏప్రిల్ 3ప్రభాతవార్త



మండలపరిధిలోని ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామంలో గురువారంసాయంత్రం ఉరుములు, మెరుపు లతో కూడినపిడుగుపాటుకు మేకలు మృత్యు వాతపడ్డాయి. బాధితుడికథనంమేరకు. గ్రామానికిచెందిన ఓటరుపకీరప్ప రోజు మాదిరిగానేగురువారం తన మేకలను తొలుకొని గ్రామసమీపంలోని పోలాలకు వెళ్లాడు. ఈ క్రమంలోసాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో పొలం పక్కనే చెట్టుకింద మేకలు తలదాచు కున్నాయి. ఈక్రమంలో పిడుగు పడడంతో పిడుగుపాటుకు గుర్రైసుమారు19మేకలతో పాటు కుక్క మృత్యువాత పడ్డాయి. మృతిచెందిన మేక విలువసుమారురూ.4 లక్షలవరకు ఉంటుందని, ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## దొడ్డి కొమరయ్యను యువత అదర్శంగా తీసుకోవాలి

–చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు

**చేవెళ్ళ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** దొడ్డి కొమరయ్యను యువత అదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రలోని దొడ్డి కొమరయ్య విగ్రహంను పూల మాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, తోలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. తెలంగాణలో దొరలు, భూస్వాముల ద్రౌజన్యానికి ఎదురునిచిలి ప్రాణాలను ఆర్పించారన్నారు.తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదురించే దైర్యం మహనీయుడున్నారు చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్,వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి,ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి,మర్పల్లి క్రిష్ణారెడ్డి,ఆగిరెడ్డి,మంగళి యాదగిరి, జాంగీర్,శివప్రసాద్,శివకుమార్, నాగులురెడ్డి,పడాల రాములు తదితరులు పాల్గోన్నారు.

## బాంబు బెదిరింపుపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరపాలి

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు రావటంతో పోలీసులు బాంబు,డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

### తనిఖీలు..దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెజేజ్ రావటంతో ఈ విషయంపై పోలీసులు పూర్తి విచారణ జరపాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ మెయిల్‌కు బాంబు బెదిరింపు రావటంతో వెంటనే కలెక్టర్ గౌతమ్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే స్పందించి కలెక్టరేట్‌కు చేరుకుని విచారణకు రంగంలోకి దిగారు. బాంబు పోలీస్‌స్క్వాడ్ బృందాలు, డాగ్‌స్క్వాడ్ టీమ్స్ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అన్ని ఛాంబర్లను, ఆఫీస్‌లను పోలీస్ బృందాలు తనిఖీలు చేశారు. అయితే బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు పోలీసులు వివరించారు. అయినా బాంబు బెదిరింపు పై తదుపరి విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పోలీసులను ఆదేశించారు. కలెక్టర్ మెయిల్‌కు బాంబు బెదిరింపు మెసేజ్ రావటంతో అధికారులు, ఉద్యోగులు అందరు కూడ భయాందోళనకు గురయ్యారు. కలెక్టర్ గౌతమ్ మెయిల్‌కు ఓ అగంతకుడు కలెక్టరేట్ కార్యాలయంను బాంబు పెట్టి పేలుస్తున్నట్లు మెసేజ్ పంపటంతో ఈ విషయం కలకలం రేపింది. ఈ విషయం జిల్లా వ్యాప్తంగ చర్చనీయాంశంగ మారింది. శామీర్‌పేట పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనతో పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, సిబ్బందితో సందర్శించి బాంబుస్క్వాడ్‌ను, డాగ్‌స్క్వాడ్‌ను రపించి విచారణ చేపట్టారు. ఎలాంటి ఆనవాలు కనిపించలేదని, నిజమా ఫేక్‌నా అనేది విచారణ దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేట్‌బషీరాబాద్ ఎసిపి కె.రాములు తెలిపారు. దీనిలో శామీర్‌పేట సిఐ శ్రీనాథ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ సంక్షేమానికి చిహ్నం

..ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్,ఏప్రిల్3, ప్రభాతవార్త:** నిరుపేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమని, అది సంక్షేమానికి చిహ్నమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దేముల్, జనగాం గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సంపన్నులు ఏ బియ్యం తింటే నిరుపేదలు కూడా అదే బియ్యం తినాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ సర్కార్ సన్నబియ్యం పంపిణికి శ్రీకారం చుట్టారని అన్నారు. సన్నబియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికేదక్కిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తామని గుర్తుచేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, టీసీసీసీ మైనార్టీ కన్వీనర్‌యండి,రియాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, ఏబ్లాక్ అధ్యక్షుడులొంక నర్సిములు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీన్‌కుమార్ గుప్తా, యువనాయకులురుద్రారం మహిపాల్‌రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ బోయిని మహేష్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, శోభారాణి, కొమ్ము గోపాల్‌రెడ్డి, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్,యంపిఓ రతన్‌సింగ్, ఉప్పరి మల్లేశం, డివైనర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ సన్నాహక సమావేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ప్రోగ్రామ్ కో ఇంచార్జీ రాజీవ్ రెడ్డి హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగంలో పొందుపరచిన హక్కుల ు కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కుల ు కాపాడుకోవాలని అన్నారు. మండలాల వారీగా పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశలు నిర్వహించి గ్రామ గ్రామన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించే విధంగా కార్యాచరణ ఏర్పాటు చేయాలని అన్నారు, రాహుల్ గాంధీ ఆదేశా నుసారం కాంగ్రెస్ పార్టీకి అ నుబంధంగా పనిచేస్తున్న ప్రతి కమిటీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. అనంతరం ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి కార్యక్రమానికి సంబంధించిన కిట్‌ను పార్టీ అధ్యక్షులకు అందజేశారు. ఈ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ గౌతమ్



శామీర్‌పేటలో రేషన్‌షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గౌతమ్ సూచించారు. గురువారం శామీర్‌పేటలోని రేషన్‌షాపును కలెక్టర్ సందర్శించి సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా సివిల్ సప్లయి ఇన్‌చార్జి అధికారి సుగుణబాయితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. శామీర్‌పేట రేషన్‌షాపుపరిధిలో ఎంతమంది లబ్దిదారులు ఉన్నారని, రేషన్‌సరుకులు సరఫరా ఎంత అవుతున్నాయని, క్రమం తప్పకుండ నెలవారిగ ఎంత మంది లబ్దిదారులు రేషన్‌సరుకులు తీసుకుంటున్నారని, సరుకులవివరాలు రిజిష్టర్‌లో నమోదు చేస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బియ్యం పంపిణీనిర్వహిస్తున్నఫింగర్ ప్రింట్ స్కానర్‌ను, స్కానర్ ేశీదులను, తూకాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రేషన్‌కార్డు కల్గిఉన్న ప్రతిలబ్ధిదారునికి సన్నబియ్యంను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని శ్రీకారంచుట్టిందన్నారు. ప్రతిరేషన్ కార్డు దారులు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగ జిల్లా వ్యాప్తంగ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా కార్డు దారులురేషన్ దుఖాణాల వద్దకువచ్చి తీసుక వెళ్ళాలన్నారు.

ఎక్కడకూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ తగిన చర్యలు తీసుకోవాలని, సన్నబియ్యం పంపిణీలో అత్యంతజాగ్రత్తగ వ్యవరించాలని డీలర్‌కు కలెక్టం ేసూచించారు. డిప్యూటీ తహసీల్దార్‌లుసంయుక్త, సృతి, సంబంధిత అధికారులు, డీలర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ధనికులు తినే తినే సన్నబియ్యం ఉచితంగా పంపిణీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్3, ప్రభాతవార్త:** ధనిక వర్గాలు తినే నాణ్యమైన సన్న బియ్యం ఉచితంగా పేదలకు పంపిణీ చేస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 8వవార్డురాజీవ్ కాలనీ, 17వ వార్డు పాత తాండూరులో ఉచితసన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్బంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదలకు కడుపునిండా అన్నంపెట్టాలన్న సంకల్పంతో సీఎంఈ గొప్ప పథకానికి శ్రీకారంచుట్టారనిఅన్నారు. తాండూరు నియోజకవర్గంలో 2,31,260మంది లబ్ధిదారులకు నెలకు దాదాపు 1500 మెట్రిక్‌టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందిస్తామన్నారు. ప్రతినెలఒక్కొక్కరికి కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. త్వరలో సన్నబియ్యంతో పాటు9రకాల సరుకులతో కూడిన రేషన్ కిట్టు ప్రభుత్వం ప్రారంభించబోతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని తెలిసినా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోఈ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంద ేన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు నెలకి ఈ పథకం ద్వారా 2 నుంచి 3 వేల రూపాయలు ఆదా అవుతాయని చెప్పారు. సన్నరకం వడ్లు పండించిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం పంపిణీతో నిరుపేదలు కడుపు నిండా భోజనం చేయలేకపోయారని ఎమ్మెల్యే పెదవి విరిచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాలరెడ్డి, నాయకులు ధారాసింగ్, అబ్దుల్ రావుఫ్, డాక్టర్ సంపత్, సోమశేఖర్, హబీబ్‌లాల, ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నర్సిములు, లింగాదల్లి రవి, వడ్డే శ్రీనివాస్, జుబేర్, బంటు వేణు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వీరోచిత పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:** భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజల ను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దొడ్డి కొమరయ్య జయంతిని వె ుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, డిబిసిడిఓ ఉపేందర్, డీఎస్సీడిఓ మల్లేశం, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి లతో కలిసి అదనపు కలెక్టర్ (రెవె న్యూ) లింగ్యా నాయక్ జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ, దొడ్డి కొమరయ్య సాధారణ గొర్రెల పెంపకం దారుల కుటుంబంలో జన్మించినప్పటికీ దొరల, భూస్వాముల అరాచకాల ు తట్టుకోలేక యువతి, యువకుల ు ఏకం చేసి వారి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల ు కూడగట్టుకొని విసునూరు దొరల ఆగడాల ు అరికట్టించడంలో ముందు వరసలో ఉండి పోరాటం చేసిన వీరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. విసు నూరు దేశ్‌ముఖ్ లు మ నుషుల ు వెట్టి చాకిరీ చేయించడంలో, వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించి ప్రజల ు ఎంతో ఇబ్బంది పెట్టే వారని, వీటికి వ్యతిరేకంగా ప్రజల ను చైతన్య పరచి నిర్మూలించగలిగిన మహా వ్యక్తి దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాముల తుపాకీ తూటాలకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్, ఏబిసిడిఓ భీమ్‌రాజ్, ఏఎస్ డబ్ల్యూఓ శుక్రవర్ధన్ రెడ్డి, వసతి గృహాల దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఇతర అధికారులు

# మళ్లీ మొదలైన ఫార్మా లొల్లి



మేడిపల్లి గ్రామంలోని ఫార్మసిటీ వద్ద పోలీసులు రైతులు

**యాచారం, ఏప్రిల్3, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ మాయలో కడ్తాల్ కందుకూర్ యాచారం మండలాలలోని సేకరించిన భూముల పైనకోర్టులో స్టే ఉండంగా హద్దులు రాళ్లుపాతడంఎంతో వరకు సమంజసం అని ఆయా గ్రామాల రైతులు గురువారం ఆందోళనవ్యక్తం చేశారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో ఫార్మాసిటీ కోసం ే సకరించి నభూములలో ఆర్డిఓ అనంతరెడ్డి, తహాసిల్దార్ అయ్యప్ప రెవెన్యూ సిబ్బంది, అడిషనల్ డీసీ వి సత్యన ారాయణ,ఎసిపికెవిపిరాజు,సీఐ కృష్ణంరాజు, 150 మంది పోలీసు బలగాలతో గట్టి బందోబస్తు మధ్య హద్దురాలను ఏర్పాటు చేయడానికి వేల్లగా రైతులు అడ్డుకున్నారు. 67 సర్వే నెంబర్లో తనభూమి ఉందని ఇది పట్టా భూమి అనికోర్టులోస్టే ఉండగా ఎలా వచ్చారని రైతు కలకొండ జంగయ్య నిలదీశారు. మాజీ సర్పంచ్ పశ్చభాష ఫార్మసిటీ ఫ్యూచర్ సిటీ రెండిట్లో ఏదోతెలుసుకున్నాకే ఇక్కడికి రావాలని పోలీసులను రెవెన్యూ అధికారులు ఇంతమంది పోలీసు బలగాలమధ్యఎందుకుఇలా చేస్తున్నారని ప్రశ్ని ంచారు. కోర్టులో స్టే ఉండగా పరిహారం అందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు రైతుల మధ్య తీవ్ర ఉధృత నెలకొంది.పరిహారం చెల్లించిన ేభూములలో హద్దురాళ్ళుఏర్పాటు చేసుకుంటే అభ్యంతరం లేదని రైతులు కొందరు పేర్కొన్నారు.వాటిని హద్దురాల ఏర్పాటు చేయకుండా వాటికి నెంబర్ వేయకుండా కాలయాపన చేస్తున్నారని వాటిని చూపించకుండా పొలాల వద్దకు రావద్దని మరికొందరు హెచ్చరించారు. రైతులను అరెస్టు చేసి కందుకూర్‌లో ఉన్న పోలీస్ స్టేషన్ కు తరలించారు. మేడిపల్లి నుండి సరికొండ పల్లెచేలక తండ వెళ్లేదారిలో హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తుండగా ఉదయం నుండి సాయంత్రం వరకు రైతుల పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు రెవెన్యూ అధికారులు రైతులకు నచచెప్పి తమపని పూర్తి చేసుకున్నారు.

# ఆక్రమ అరెస్టులతో ఉద్యమాలను అపలేరు

### ప్రభుత్వం భూముల వేలంను అపకుంటే సహించేదిలేదు

### -చేవెళ్ల బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి

**చేవెళ్ళ, ఏప్రిల్ 3, ప్రభాతవార్తచ:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వెలంను అపకుంటే ఉద్యమంను ఇంకా ఉదృతం చేస్తామని, అక్రమ అరెస్టలతో తమ ఉద్యమాలను అపలేరని చేవెళ్ల బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సియు భూములను విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బిజెవైఎం అద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం రెవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్దం చెశారు. ఈ సందర్బంగా చేవెళ్ల బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్‌మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్దుల భవిష్యత్‌నఉ అందకారంలోకి నెట్టెందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రియల్ ఎస్టెట్ వ్యాపారులతో కుమ్ముక్కై ప్రభుత్వ భూములను చౌకధరలకు విక్రయింస్తుందన్నారు. యూనివర్సిటి భూముల వెలంను ఆపకుంటే పెద్ద ఎత్తున అదోళన చేస్తామన్నారు.ప్రజల తరుపు బిజెపి నిరంతరం అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వంకు గుణపాఠం చెబుతామన్నారు. బిజెపి మండల శాఖ అద్యక్షుడు ఆత్తెల్లి ఆనంతరెడ్డి, సినియర్‌నాయకులుమల్గారిమధుకర్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, చాకలి శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్,గుడిపల్లినితిష్‌రెడ్డి,బండారి చంద్రారెడ్డి పాల్గోన్నారు.



చేవెళ్లలో సిఎం రెవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్దం చేస్తున్న చేవెళ్ల బిజెపి నాయకులు

## మంచినీటిని వృధా చేయకూడదు

మాజీ చైర్‌పర్సన్ పావని

**ఘట్‌కేసర్,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులో వేస్తున్న బోరు తవ్వకాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గతంలో తీర్మాణం చేసిన మేరకు 10 వార్డు ప్రజలకు నీటి సమస్య రాకుండా మంచి నీటి బోరు వేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ నుంచి సరఫరా అయ్యే నీటిని వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలనిఆమె సూచించారు. ఈ సందర్భంగా స్థానికకాలనీవాసులు శాలువాతో సన్మానించారు. ో మాజీ కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, సత్యనారాయణ, రాజేశ్వరీ, నాగభూషణం, అంజి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై కేసులను ఎత్తివేయాలి

రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్

**చేవెళ్ళ,ఏప్రిల్3,ప్రభాతవార్త:** విద్యార్దులపై పెట్టన కెసులను ఎత్తివేయాలని పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. హెచ్‌సియు యూనివర్సిటీ 400 ఎకరాలభూమినియూనివర్సిటీకికేటా యించాలని చలో సెక్రటెరియట్ కార్యక్రమంకు వెళ్తున్న పిడిఎస్‌యు నాయకులను గురువారం చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా పిడిఎస్‌యు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో అప్రజాస్వామిక సర్కులర్‌లను వెనక్కి తీసుకోవాలన్నారు.

400 ఎకరాల భూముల అక్రమణ నిలిపి వేయాలని,పర్యావరణాన్ని, జీవ వైవిద్యాన్ని నష్టంచేకూర్చేవిధానాలను మాను కోవాలన్నారు. అందోళన చేస్తున్న విద్యార్దులపై కెసులను నమోదు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం కార్పోరేట్‌కు వత్తాసు పలుకుతుందని, ప్రభుత్వం విద్యార్దులపట్ల నిరంకుశత్వం వీడి విద్యార్దులతో చర్చలు జరుపాలన్నారు.అరెస్ట్ చేసిన విద్యార్దులను విడుదల చేసి అక్రమ కెసులను ఎత్తివేయాలన్నారు. పిడిఎస్‌యు నాయులు కోజ్జకి జైపాల్,శ్రీకాంత్, ఆశోక్, ప్రభాస్ తదితరులున్నారు.

## తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య

జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి



దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,

**హైదరాబాద్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** తెలంగాణ చైతన్య జ్వాల, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య 99వ జయంతి ఉత్సవంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, రైతాంగ యోదుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. భూమి కోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. బిసి సంక్షేమ అధికారి కేశురాం, కలెక్టరేట్ ఏవో సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి రమేష్, మాధవరెడ్డి, కుల సంఘంనేతలు, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్, సి.హెచ్. కొండయ్య, చిత్తరంజన్, కాటపల్లి శ్రీశైలం, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# 6న శ్రీరామనవమి శోభాయాత్ర

**-సీతారాంబాగ్ నుండి హనుమాన్ వ్యాయామశాల వరకు యాత్ర**

**-20 వేల మంది పోలీసులతో బందోబస్తు**



ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి శోభాయాత్ర ప్రధాన ఊరేగింపు మార్గంను పరిశీలిస్తున్న సిపి సి.వి.ఆనంద్

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా సీతా రామ్‌బాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో అన్ని శాఖల అధికారులతో గురువారం సమన్వయ సమావేశం జరిగింది. సివి ఆనంద్ మాట్లాడుతూ శ్రీరామ నవమి శోభా యాత్ర 2010 లో ప్రారంభమై అనతి కాలంలోనే దేశ వ్యాప్తంగా ఖ్యాతి పొందిందన్నారు. శ్రీరామనవమి శోభా యాత్ర ౧ కొనసాగుతుందని, శ్రీరామ నవమి శోభా యాత్ర శాంతి యుతంగా, సంతోషంగా జరుపుకోవాలి కోరారు. హైదరాబాద్ సిటీ పోలీసు తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. శోభా యాత్ర శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసు వారితో సహకరించాలన్నారు. శోభా యాత్ర మధ్యాహ్నము 1 గంటల వరకు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, శోభా యాత్ర దారులు చాలా చిన్నగా ఉండటం వలన, పెద్ద టస్కర్ వాహనాలు వెళ్ళడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది, కావున ముందస్తుగా వాహనాలతో ఒక ట్రయల్ రన్ ఏర్పాటు చేసుకోవాలని ఉత్సవ సమితి సభ్యులకు సూచించారు. పోలీసు శాఖ తరపున డ్రోన్ల సహాయముతో బందోబస్తును పర్యవేక్షిస్తుంటామని పేర్కొన్నారు. ఎవరైనా డ్రోన్లు వాడాలన్నా ముందస్తుగా స్థానిక పోలీసు వారి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. డిజె సౌండ్ వాడటము వాలన ప్రజలకు గుండె జబ్బులు, వినికిడి సమస్యలు వస్తున్నట్లు తెలిసింది. కావున అందరి క్షేమము కోరి మీరు డిజెకు బదులుగా సౌండ్ సిస్టమ్‌ను వాడినచో అందరికి మేలు జరుగుతుందన్నారు. శోభా యాత్రలో ఇతర వర్గాలను కించపరిచే విధంగా పాటలు, స్పీచ్‌లు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులను కోరినారు. ఐసిసిసి బిల్డింగ్ నందు జాయింట్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి శోభా యాత్ర ను పర్యవేక్షిస్తాము. శోభా యాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగియడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని కోరారు. శోభా యాత్ర మార్గంలో అన్ని ప్రధాన కూడళ్ళ వద్ద, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లతో పాటుగా, నిరంతరం సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. శోభా యాత్ర నిర్వాహకులు విగ్రహాల ప్రతిమల ఎత్తులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శోభా యాత్రకు 20వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నేరస్తులపై షీ టీం, సిసిఎస్ పోలీసులతో వారి కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సమన్వయ సమావేశము అనంతరం సివి ఆనంద్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు ,ఆర్అండ్‌బి , విద్యుత్తు, అగ్నిమాపక, విద్యుత్తు, 108 సర్వీసు, ఆర్.టి.సి, వాటర్ సప్లై, ఆర్‌టిఎ తదితర శాఖల అధికారులు కలిసి 6వ తేదిన జరిగే శ్రీరామ నవమి శోభా యాత్ర ప్రధాన ఊరేగింపు మార్గంను పరిశీలించారు. ఊరేగింపు మంగళ్‌హాట్ నుండి ప్రారంభమై పురానాపూల్ గాంధీ విగ్రహం, జుమేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్ గంజ్, గౌలిగుడ, కోటి ఆంధ్రా బ్యాంకు చౌరస్తా, హనుమాన్ వ్యాయామ శాల గ్రౌండ్‌లో ముగుస్తుంది. ఈ కార్యక్రమానికి అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్, జోయల్ డేవీస్ ఐపిఎస్ జాయింట్ సిపి ట్రాఫిక్, జి.చంద్ర మోహన్ డిసిపి సౌత్ వెస్ట్ జోన్, బి. బాలస్వామి ఐపిఎస్ డిసిపి ఈస్ట్ జోన్, అడిషనల్ కమిషనర్ జిహెచ్ ఎంసి, శ్రీనివాస రావు, డివై.ఆర్.ఎం ఆర్టిసి, భగవంతరావు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సెక్రటరీ కృష్ణ ఆర్గనైజర్, గోవింద్ రాఠ్యే, జనరల్ సెక్రటరీ, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ఆనంద్ సింగ్ ఆర్గనైజర్లు, వెంకన్న, డిఎఫ్ఓ అమరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్, చైతన్యకుమార్ డిసిపి ఎస్.బి, స్నేహ మెహ్రా ఐపిఎస్. డిసిపి సౌత్ జోన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు జరిగేలా అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి, డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేసుకునేలా గర్భిణీలను ఆశా, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది చైతన్యపర్చాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రోగ్రామ్ అధికారులు, ఎస్‌పిహెచ్‌ఓలు, వైద్య అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఆదిశగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని సూచించారు. ప్రతి పీహెచ్‌సీల్లో గర్భిణీల రిజిస్ట్రేషన్ సంఖ్య పెరగాలని, ప్రభుత్వ లక్ష్యాలను ఆస్పత్రి వైద్యాధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్ట్రేషన్, ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, కుష్టు వ్యాధి నివారణ అలాగే క్షయ వ్యాధిపై వైద్య విభాగాల వారీగా సమీక్షించారు. గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్‌లో ఆశా, ఏఎన్ ఎంల పాత్ర ప్రముఖంగా ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో 68 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అలాగే 42 శాతం ప్రసవాలు ప్రవేట్ ఆసుపత్రుల్లో జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 72 శాతం వరకు పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో బీసీజీ 129, ఓపివి 120 శాతం, హైపర్ టైటిస్ బి 94 శాతం అలాగే పెంటా వాక్సిన్ 129 శాతం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమాల నిర్వహణకు వచ్చే సంవత్సరం కూడా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు మానసిక వ్యాధి నిపుణుల ద్వారా అవగాహన కల్పించి ఆత్మహత్యలు నివారణకు ప్రత్యేక కృషి, గతం కంటే నివారణ చర్యలు తెలిపారు. ఎన్ సి డి ద్వారా డయాబెటిస్, బ్లడ్ ప్రెషర్, క్యాన్సర్, హార్ట్ స్ట్రోక్, బ్రెస్ట్ కాన్సర్, లపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యచరణ చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని, చల్లాదేవి డిడిసిఓ డాక్టర్ సరస్వతి, మాస్ మీడియా అధికారి, రాములు, డిప్యూటీ డెమో నరసింహా, జిల్లాలోని అందరూ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

## శివాలయం చుట్టూ మూసీ వరద

**-ఇరుక్కుపోయిన ఇద్దరు వ్యక్తులు**

**-సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

**-కాపాడిన రెస్క్యూ టీం**



దేవాలయం వద్ద ఇరుక్కుపోయిన వీరయ్య, నాగేందర్

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మూసీనది మధ్యలో ఉన్న శివాలయంలో ఇద్దరు వ్యక్తులు ఇరుక్కుపోయారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చైతన్యపురి డివిజన్ ఫనిగిరి కాలనీ వద్ద ఉన్న పురాతన దేవాలయం మూసీ నది మధ్యలో ఉంది. వేసవి కాలం కావడంతో అక్కడ ప్రవాహం లేదు. దేవాలయం వద్ద గద్దె కట్టడం కోసం వీరయ్య, నాగేందర్ అనే ఇద్దరు వ్యక్తులు గురువారం దేవాలయం పనులు చేయడానికి వెళ్లారు. కాగా గురువారం అకస్మాత్తుగా వర్షం కురవడంతో వీరయ్య, నాగేందర్ గుడి వద్ద ఉండిపోయారు. వర్షం తగ్గుతుందని భావించగా వర్షం తీవ్రం కావడంతో దేవాలయం చుట్టూ వరద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో వీరయ్య, నాగేందర్ నది మధ్య ఉన్న దేవాలయం వద్ద ఉండిపోయారు. ఫణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ కృష్ణారెడ్డి సమాచారం తెలుసుకొని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా తెలిపారు. కార్పొరేటర్ వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దీంతో సరూర్‌నగర్ ఉపకమిషనర్ సుజాత, ఏఈ పార్వతి, డీఈ శ్రీనివాస్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఓ పక్క వర్షం ఎక్కువై వరద నీటి ప్రవాహం పెరుగుతుండడం మరోపక్క చీకటి పడుతుండడంతో సహాయక చర్యలకు సంబంధించి అధికారులు తమ సిబ్బందితో అప్రమత్తమయ్యారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, ఫైర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ వెంటనే రెస్క్యూ టీంను సంఘటన స్థలానికి సహాయక చర్యల నిమిత్తం పంపించారు. రెస్క్యూ టీం గుడి వద్ద ఉన్న వీరయ్య, నాగేందర్‌లను రక్షించడానికి తాడ్ల సహాయంతో గుడి వద్దకు వెళ్లి వారిద్దరిని క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వీరయ్య, నాగేందర్‌లను కాపాడడంతో కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా వారికి ధన్యవాదాలు తెలిపారు.



వీరయ్య నాగేందర్‌లను బయటకు తీసుకు వస్తున్న రెస్క్యూ టీం బృందం

## వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**

**హైదరాబాద్, ఏప్రిల్ 03,ప్రభాతవార్త:** నగరంలో కురుస్తున్న అకాల వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. నగరంలో గురువారం సాయంత్రం నుండి కురిసిన వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గురువారం సాయంత్రం అధిక వర్షపాతం నేపథ్యంలో మేయర్ జోనల్ కమిషనర్ల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేసారు. కూలిన చెట్లను హైడ్రా, డిఆర్ఎఫ్ బృందాలు తొలగిస్తున్నాయన్నారు. శేరిలింగంపల్లి జోన్ లో రైల్వే అండర్ బ్రిడ్జి వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్న నేపథ్యంలో అక్కడ ప్రజలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారులను ఆదేశించారు. కూకట్ పల్లి జోన్ లో కూడా పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని మేయర్ జోనల్ కమిషనర్‌ను ఆదేశించగా వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు మేయర్ కు వివరించారు. ఎల్ బినగర్ జోన్ లో కూడా పిల్లలు వరదలో చిక్కుకుపోయినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వెంటనే పిల్లలను కాపాడాలని మేయర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసర మైతేనే బయటికి రావాలని, రోడ్డుపై నిలిచిన నీటిలో చిన్న పిల్లలు, వృద్ధులు వెళ్లకూడదని, మ్యాన్ హోల్స్ తెరవ వద్దని మేయర్ ప్రజలను కోరారు. అత్యవసరమైతే జిహెచ్ఎంసి కాల్ సెంటర్ కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించడానికి ఇదే సరైన సమయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో అక్కడే నీటి సంరక్షణ గుంటలను ఏర్పాటు చేయాలని మేయర్ సూచించారు.

### కొంపల్లిలో హైడ్రా కూల్చివేతలు

**కొంపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

మేడ్చల్ కొంపల్లిలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గురువారం జయభేరి పార్క్‌లోని సినీ ప్లానెట్ లైన్‌లో కొంపల్లి మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, రాకేష్ ఆధ్వర్యంలో ఇరువైపులా ఉన్న దుకాణాలు కూల్చివేశారు. రోడ్డు 60ఫీట్లకు విస్తీర్ణం కానున్న నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాదారులకు 15రోజుల క్రితమే నోటీసులు ఇచ్చామని అధికారులు తెలిపారు. దుకాణాదారులకు ఇచ్చిన గడువు పూర్తి అయ్యిందని ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్నట్లుగా తెలిపారు.

### ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్‌లో మంచి వసూలు సాధించినందుకు అభినందన పత్రం

**కొంపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

డా.ఎంసిఆర్ హెచ్ఆర్‌డిఐలో గురువారం జరిగిన రివ్యూ మీటింగ్‌లో శానిటేషన్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, ఎల్ఆర్ఎస్ వివిధ అంశాలను రివ్యూ చేయడం జరిగింది. ఈ రివ్యూలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్‌లో మంచి వసూలు సాధించినందుకు గాను కమిషనర్ ఎన్.కృష్ణారెడ్డికి అప్రిసేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆస్తి పన్నులు సమయానికి చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.





# ఈదురుగాలులతో భారీ వర్షం

**-కూలిన చెట్లు..ఒరిగిన స్తంభాలు -జలమయమైన రహదారులు,ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడు తున్న నగరవాసులకు వరుణుడు కనుకరించాడు. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. భారీ ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. నగరంలో సుమారు గంటపాటు వరుణుడు దంచికొట్టాడు. భారీగా కురిసిన వానతో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్,అమీర్‌పేట్, బోరబండ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పటాన్‌చెరువు, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్,ఎల్బీనగర్, హయత్‌నగర్, తార్నాక, బోడుప్పల్, నాచారం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీగా కురిసిన వానతో రోడ్లన్నీ కాలువలను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రోడ్ల మీద నీరు నిలిచిపోయింది. దీంతో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ నిలిచిపోయింది. సిటీ సివిల్ కోర్టులో, ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హోటల్ వద్ద కార్లపై చెట్లు కూలాయి. ఈ ఘటనలో ఎవ్వరికి ప్రమాదం జరగలేదు.






సెక్రటేరియట్ ముందు చెరువును తలపిస్తున్న రహదారి..

భారీగా కురిసిన వర్షానికి తెలంగాణ సెక్రటేరియట్ ముందు రహదారులు చెరువును తలపించాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. చార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. స్తంబాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

**వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తమైన హైడ్రా..**

ఈదురు గాలులతో పాటు వర్షానికి నేల కొరిగిన చెట్లను హైడ్రా బృందాలు యుద్ధ ప్రాతిపదికన తొలగించాయి. పలుచోట్ల వరద నీరు నిలిచిపోగా తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. వృక్షాలు పడిన ప్రాంతాలను, నీరు నిలిచిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా పరిశీలించారు. ఖైరతాబాద్ సోమాజిగూడ ఆర్టీఏ కార్యాలయానికి చేరువలో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాన్ని 40 నిమిషాల్లో అక్కడి బృందాలు తొలగించాయి. సైదాబాద్ స్టేట్ బ్యాంక్ కాలనీ, బషీర్‌బాగ్, నెక్లెస్ రోడ్డు, ముషీ రాబాద్, అసెంబ్లీ రోడ్డు, బంజారా హిల్స్ తదితర ప్రాంతాలలో రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను తొలగించాయి. ఓల్డ్ అల్వాల్, ఎల్బీనగర్, బేగంపే ట, మాదాపూర్, మేహిదిపట్నంలోని ఎన్ఎండిసి వద్ద మోకాళ్లకు పైగా నిలిచిపోయిన వరద నీటిని హైడ్రా, డిఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి.

# ఎర్లీబర్డ్ టార్గెట్ వెయ్యికోట్లు..




**-ముందుగా ఆస్థిపన్ను చెల్లించేవారికి 5శాతం రాయితీ**

**-గత మూడురోజుల్లో 25కోట్లకుపైగా వసూలు**

**-నెలాఖరువరకు పథకం వినియోగించునే అవకాశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి )ఎర్లీ బర్డ్ పథకం ద్వారా వెయ్యి కోట్ల రూపాయల పన్ను వసూలు చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఈ పథకం కింద ముందుగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5శాతం రాయితీ ఇస్తుంది. ఏప్రిల్ 1న ప్రారంభమైన ఈపథకం ఈ నెల చివరి వరకు అమలులో ఉంటుంది. ఈ సీం కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో 830 కోట్ల రూపాయల పన్ను వసూలు కాగా, ఈసారి వెయ్యి కోట్ల రూపాయలు వసూలు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పన్ను వసూలు కోసం డిప్యూటీ కమిషనర్లు, టాక్స్ ఇన్స్పెక్టర్లు. బిల్ కలెక్టర్లు మళ్లీ ఫీల్డ్‌లోకి వెళ్లనున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఆస్తిపన్ను వసూళ్లలో భాగంగా టార్గెట్ రూ.2 వేల కోట్లకు చేరుకునే ప్రయత్నంలో భాగంగా గత మార్చి నెల చివరిరెండు రోజుల్లో కమిషనర్ ఇలంబర్తి ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల్లో సుమారు రూ.20 కోట్లను వసూలు చేసినట్లు సమాచారం. పశు సంవర్ధక శాఖ, జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), ఇండియన్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), 8వ బెటాలియన్ కొండాపూర్ క్యాంపస్, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ కార్యాలయం, నిమ్స్, సెరీకల్చర్, స్టేట్ రూరల్ డెవలప్ మెంట్ విభాగాలకు చెందిన ప్రాపర్టీ ట్యాక్స్ పెండింగ్లో ఉన్న విషయాన్ని ట్యాక్స్ సిబ్బంది కమిషనర్ ఇలంబర్తి దృష్టికి తీసుకెళ్లగా, కమిషనర్ తనదైన శైలిలో ఆయా విభాగాల విభాగాధిపతులతో మాట్లాడి, ట్యాక్స్ జీహెచ్ఎంసీకి చెల్లించేలా వ్యవహరించినట్లు తెలుస్తుంది. ఈరకంగా ఆయా శాఖల నుంచి చివరి రెండు రోజుల్లో జీహెచ్ఎంసీకి రూ.20 కోట్ల ట్యాక్స్ వసూలైంది.

**సిబ్బందిని ప్రశంసించిన కమిషనర్..**

గత ఆర్థిక సంవత్సరంకి సంబంధించి రూ. 2వేల కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్ను టార్గెట్‌గా పెట్టుకున్న అధికారులు మధ్యలో సర్వేలు వంటివి చేపట్టడంతో అంతకు ముందుటి ఆర్థిక సంవత్స రం (2023-24) లో వసూలైన రూ. 1.917 కోట్లకు మించి ఒక్క కోటి రూపాయలు ఎక్కువ కలెక్షన్ చేసినాచాలని భావించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా గత ఆర్థిక సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్ రూ.2.038 కోట్లు వసూలు కావటంతో సంతృప్తిచెందిన కమిషనర్ ట్యాక్స్, రెవెన్యూ సిబ్బందికి ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలను జారీ చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పండుగ, సాధారణ సెలవుల ను రద్దు చేయటం తో సెలవుల్లో కూడా ట్యాక్స్ కలెక్షన్ చేసిందుకు ఈరెండు విభాగాలకు చెందిన 800 మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలుస్తుంది.

## దుష్ప్రచారం చేస్తున్నాడని మైనర్ హత్య

**-రాళ్లతో కొట్టి చంపిన దుండగులు**

**-ఇద్దరి నిందితుల అరెస్టు**

**అత్తాపూర్ ఏప్రిల్3,ప్రభాతవార్త :** తమపై దుష్ప్రచారం చేసున్నాడని పగతో ఓ బాలుడిని రాళ్లతో కొట్టి చంపిన దారుణ ఘటన అత్తాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అత్తాపూర్‌లోని గోల్డెన్ సిటీలో మహమ్మద్ రహీం (15)అనే బాలుడిని గుర్తుతెలియని దుండగులు రాళ్లతో కొట్టి చంపి అనంతరం మృతదేహాన్ని మీరాలం చెరువు సమీపంలో పడేశారు. ఉదయం స్థానికులు చూసి సమాచారం ఇవ్వడంతో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో తండ్రి రఫిక్ సంఘట స్థలానికి చేరుకొని కొడుకు మృతదేహాన్ని చూసి విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు



నమోదు చేసుకున్న పోలీసులు కేసును చేధించారు. డిసిపి శ్రీనివాస్ వివరాల ప్రకారం... మృతుడు రహీం తమ పకార్లు సృష్టిస్తున్నాడని పగ పెంచుకున్న నిందితులు అజాద్, నాగేందర్‌లు బుధవారం రాత్రి బాలుడు రహీంను హత్య చేసినట్లు తెలిపారు. నిందితుడు అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో రౌడిషీటర్‌గా ఉన్నాడు. మరో నిందితుడు నాగేంద్రపై గతంలో ఎన్‌డిపిఎస్ చట్టం కింది కేసులో నిందితుడు ఉన్నాడు. ఇద్దరిని పట్టుకొని రిమాండ్ తరలించారు.

